సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
బుధవారం 22, జనవరి 2025 పేజీలు - 8

# పేర్లపై తలెత్తుతున్న సమస్య పై కలెక్టర్ స్పష్టత

**నల్గొండ జిల్లా బ్యూరో**

ప్రజా పాలన గ్రామసభలలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జాబితాలలోని పేర్లపై తలెత్తుతున్న అయోమయాన్ని తొలగిస్తూ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టతనిచ్చారు. ఆయా పథకాల కింద గతంలో చేసుకున్న దరఖాస్తుల ఆధారంగా వచ్చిన జాబితాను మాత్రమే గ్రామసభలలో చదివి వినిపించడం జరుగుతున్నదని ఆమె స్పష్టం చేశారు. జాబితాలో ఎవరి పేర్లయినా రానట్లయితే కంగారు పడాల్సిన అవసరం లేదని, అందుకే రాష్ట్ర ప్రభుత్వం అలాంటివారి కోసం ప్రత్యేకంగా గ్రామసభలలోనే తిరిగి దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని, వెసులుబాటును కల్పించిందని తెలిపారు. ఒకవేళ గ్రామ సభలలో కూడా దరఖాస్తు సమర్పించలేకపోతే ఎంపీడీవో కార్యాలయాలు, మున్సిపాలిటీలలో అయితే మున్సిపల్ కమిషనర్ కార్యా లయాలలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన మీ- సేవ కేంద్రాల్లో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలకు దరఖాస్తులను సమర్పించవచ్చని ఆమె పునరుద్ఘాటించారు. మంగళవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో కొన్నిచోట్ల కొంతమంది వారి పేర్లు జాబితాలో లేవని, జాబితా సరిగా లేదంటూ పేర్కొన్న దృష్ట్యా ఆమె పై వివరణ ఇచ్చారు. పై పథకాలకు వచ్చిన దరఖాస్తులలో నుండి చదివిన పేర్లు మాత్రమేనని, ఎట్టి పరిస్థితులలో అనర్హులు జాబితాలో ఉండరని, అలాగే అర్హులందరికీ ప్రభుత్వ పథకాల లబ్ధి అందాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం అని ఈ విషయాన్ని ప్రజలందరూ గమనించాలని, ఈ మేరకు జాబితాలలో పేర్లు లేని వారందరూ తిరిగి దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు.

# గ్రామ/వార్డు సభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**నల్గొండ జిల్లా బ్యూరో**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు గ్రామ/వార్డు సభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసే కార్యక్రమం మంగళవారం ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఈ పథకాలకు లబ్ధిదారుల ఎంపికకు ఉద్దేశించి ప్రారంభమైన గ్రామసభలలో భాగంగా, మంగళవారం ఆమె నల్గొండ మున్సిపల్ పరిధిలోని ఒకటవ వార్డు (పాన గల్లు)లో నిర్వహించిన వార్డు సభకు హాజరయ్యారు. వార్డు సభ ప్రక్రియ ను జిల్లా కలెక్టర్ పరిశీలించడమే కాకుండా ఆయా పథకాల కింద లబ్ధిదా రులనుండి నూతన దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గత వారం క్రితం నుండి ఆయా పథకాల కింద లబ్ధిదారుల ఎంపికకు నిర్వహించిన సర్వేలో అర్హత ఉన్న వారి పేర్లను జిల్లా వ్యాప్తంగా గ్రామ, వార్డు సభల్లో చదివి వినిపిస్తున్నట్లు తెలిపారు. గ్రామసభలలో ఆయా జాబితాలపై ఏవైనా అభ్యంతరాలు వచ్చినట్లయితే నమోదు చేస్తున్నామ న్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కింద జాబితాలో పేర్లు రాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రస్తుతం నిర్వహిస్తున్న గ్రామసభలలో తిరిగి ఆయా పథకాలకు దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ వెల్లడించారు. అలాగే గ్రామసభలలో దరఖాస్తులు సమర్పించలేకపోయిన వారు ఎంపీ డీవో, మున్సిపల్ కార్యాలయాలలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన మీ-సేవ కేంద్రాలలో దరఖాస్తులు సమర్పించవచ్చని చెప్పారు. గతంలో దరఖా స్తులు ఇచ్చి,జాబితాలో పేర్లు రానివారు ఇప్పుడు దరఖాస్తులు ఇవ్వవచ్చని ఆమె స్పష్టం చేశారు. ఆయా పథకాల కింద అర్హులు తప్పిపోకుండా అర్హత ఉన్న ప్రతి లబ్దిదారునికి లబ్ది కలిగించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు.ఆయా పథకాలకు నూతనంగా సమర్పించే దరఖా స్తులను పకడ్బందీగా రిజిస్టర్లో నమోదు చేస్తున్నామని అన్నారు. రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, అందువల్ల ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె పునరుద్ఘాటించారు. ఆయా పథకాలకు సంబంధించి ప్రజలకు ఏవైనా సందేహాలు తలెత్తినట్లయితే సంబంధిత ఎంపీడీవో లేదా మున్సిపల్ కమిషనర్లను సంప్రదించవచ్చని తెలిపారు. గ్రామసభలో ఆమోదం పొందిన జాబితాలను ఎప్పటికప్పుడు డేటా ఎంట్రీ సైతం చేయిస్తున్నామని కలెక్టర్ చెప్పారు. నల్గొండ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ తదితరులు ఉన్నారు.

# మల్టీలెవల్ మార్కెటింగ్ మోసాలను గుర్తించండి

## జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్



సూర్యాపేట టౌన్, మేజర్‌న్యూస్ : గొలుసుకట్టు వ్యాపారాలు చేస్తూ ప్రజలను మోసం చేసే మల్టీలెవల్ వ్యాపారాలు పెరుగుతున్నాయని అలాంటి వాటిని నమ్మి మోసపోవద్దని జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ మంగళవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. నిత్యవసర సరుకులు, గృహోపకరణాలు, వ్యవసాయ అనుబంధ ఉత్పత్తులు, క్రిప్టో కరెన్సీ మొదలగు వాటి పేర్లు చెప్పి ప్రజలను ఆర్థిక మోసాలకు గురిచేసే మోసాలు ఎక్కువ అయ్యాయని ఆయన వివరించారు. మీ క్రింద ఎక్కువ మంది ఏజెంట్లను చేర్పించి తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు పొందండనే వాటిని నమ్మవద్దన్నారు. ఇలాంటి మల్టీలెవల్ వ్యాపారం చేస్తూ ప్రజల నుండి డబ్బులు సేకరించి ఆర్థికంగా మోసం చేసిన విషయమై పోలీసులు ప్రత్యేక చొరవ తీసుకుని బాధితులను చైతన్యపరిచి ఫిర్యాదులు తీసుకుని జిల్లాలో రెండు కేసులు నమోదు చేసినట్లు గుర్తు చేశారు. చైన్ సిస్టం మార్కెటింగ్ వ్యాపారాల ద్వారా ఆర్థికపరమైన మోసాలు జరుగుతున్నాయని ప్రజలు గుర్తించాలని కోరారు. ఎక్కువ మంది ఏజెంట్లను చేర్పిస్తే రివార్డులు, పాయింట్లు లభిస్తాయని కేటుగాళ్లు ఆశ చూపుతారన్నారు. ఇలాంటి వారి మాయమాటలు నమ్మి అత్యాశకు పోతే భారీగా ఆర్థిక నష్టం జరుగుతుందని వివరించారు. సైబర్ మోసగాళ్ళు కొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతు న్నారన్నారు. సైబర్ మోసాల పట్ల ప్రజల్లో అవగాహన పెరగడంతో మల్టీలెవల్ మార్కెటింగ్‌పై దృష్టి సారించి గొలుసుకట్టు వ్యాపారాల పేరుతో వాట్సప్, టెలిగ్రామ్, ఫేస్‌బుక్ లాంటి సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రకటనలు చేసి అమాయకులను ఆకర్షించి మోసగించి ఆర్థిక నష్టాన్ని కలుగు జేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మల్టీలెవల్ మార్కెటింగ్‌ను చాలా మంది విదేశాల్లో ఉండి ఒక రాకెట్‌లా నడుపుతున్నారని భారీ లాభాలతోపాటు లగ్జరీకార్లు, ఫారిన్ టూర్ల పేరిట తమ ముఠాలతో అమాయకులకు వల పన్నుతున్నారని పేర్కొన్నారు. అతి తక్కువ కాలంలో అధిక లాభాలు వస్తాయని ఎవరైనా చెప్తే అది మోసమని గ్రహించాలి, లేదంటే ప్రజల్ని మాయలోకి దింపి డబ్బులు కొల్లగొడతారు, అత్యాశకు పోతే మోసపోవడం ఖాయం అని స్పష్టం చేశారు.

మిగతా 2లో

# నల్గొండ మున్సిపల్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత

**- ఫర్నిచర్ ధ్వంసం... పోలీసులతో వాగ్వాదం...**

**- ఫ్లెక్సీలు, బ్యానర్లు చించారంటూ గొడవ....**

**- మాజీ ఎమ్మెల్యే కంచర్ల అరెస్ట్.... విడుదల**

**నల్గొండ జిల్లా బ్యూరో**

టిఆర్ఎస్ ఫ్లెక్సీలు, బ్యానర్లు చించారంటూ టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున మున్సిపల్ కమిషన్కు వ్యతిరేకంగా మంగళవారం ఉదయం ఆందోళన చేపట్టారు. కమిషనర్‌కు వ్యతిరేకంగా, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి వ్యతిరేకంగా టిఆర్ఎస్ శ్రేణులు నినాదాలు చేస్తూ మున్సిపాలిటీ కార్యాలయంలోని ఫర్నిచర్ ధ్వంసం చేశారు. దీంతో ఆ ప్రాంతంలో ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలు ఒక్కసారిగా బీఆర్ఎస్ శ్రేణులకు వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. పోలీసులు టిఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల గొడవను సద్దుమణిగించేందుకు ప్రయత్నం చేశారు. కమిషనర్ వచ్చేవరకు ఆఫీస్ నుంచి కదిలేది లేదని చెప్పడంతో తోపులాట జరిగింది ఈ తోపులాటలో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి సోమ సిల్లీపోయారు. పోలీసులు టిఆర్ఎస్ నాయకులను కార్యకర్తలను బయటికి పంపించి భూపాల్ రెడ్డిని అరెస్టు చేసి నాంపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు అనంతరం జమానతుపై విడుదల చేశారు. ఇటీవల టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నల్గొండ గడియారం సెంటర్లో నిరసన కార్యక్రమాన్ని తెలిపేందుకు అనుమతి కోరగా పోలీసులు అనుమతించలేదు. అయినప్పటికీ టిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు బ్యానర్లు ఏర్పాటు చేయడంతో వాటిని మున్సిపల్ అధికారులు తొలగించారు. దీంతో టిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున మున్సిపల్ కార్యాలయం పై దాడి చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. టిఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య పెద్ద ఎత్తున ఘర్షణలు జరిగాయి. గొడవను సద్దుమణింప చేసేందుకు కంచర్లను అరెస్టు చేసితీసుకువెళ్లి విడుదల చేశారు. టిఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ అరాచక పాలన కొనసాగిస్తుందని కక్ష సాధింపు ధ్వనితో టిఆర్ఎస్ నాయకుల పై దాడులు చేశారని ఆరోపణలు చేశారు. కంచర్లను నాంపల్లికి తరలించడంతో ఆయనను పరామర్శించడానికి టిఆర్ఎస్ అధ్యక్షులు రామావత్ రవీంద్ర కుమార్, మాజీ జెడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పైళ్ల శేఖర్ రెడ్డిలు పరామర్శించారు.







# క్రీడలతో మానసిక శారీరక ఉల్లాసం



హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ : క్రీడలు ఆడటం వలన మానసిక,శారీరక ఉల్లాసాన్ని పొందవచ్చుని జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు, న్యాయశాఖ సిబ్బందికి, కోర్టు కానిస్టేబుల్స్‌కు నిర్వహించిన ఆటల పోటీలను మంగళవారం బార్ అసోసియేషన్ హాల్లో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటల పోటీలలో గెలుపు ఓటములు సహజమన్నారు. క్రీడాకారులు ఓటమితో కృంగిపోయి ఎదుటి పక్షం వారి పై కక్షపూరిత పెంపొం దించుకోవద్దని ఆయన సూచించారు. న్యాయవాదులతో పాటుగా న్యాయశాఖ సిబ్బంది, పోలీస్‌సిబ్బందిని ఆటల పోటీలలో పాల్గొనేటట్లు చేయడం అభినందనీయ మని ఆయన బార్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు. క్యారమ్ పోటీలలో జూనియర్ సివిల్ జడ్జి మారుతీప్రసాద్ టీం విజయం సాధించడం జరిగింది. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి జక్కుల వీరయ్య,క్రీడల కార్యదర్శి వెంకటేష్ నాయక్, న్యాయవాదులు శ్రీనివాసరావు, సత్యనారాయణ, రవికుమార్, రాఘవ రావు, నగేష్‌రాథోడ్, మోహన్, నరేష్, కుక్కడపు నరసింహారావు, వీజికె మూర్తి, సురేష్, శ్రీనివాసరావు, బాలాజీనాయక్, వెంకయ్య, సత్యనారాయణ, రాముడు, శ్రీనునాయక్ పాల్గొన్నారు.

**కోదాడ :** ఒత్తిడి నుంచి బయటపడేందుకు, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంత



గానో దోహదపడతాయని కోదాడ సీనియర్ సివిల్ జడ్జి కే.సురేష్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి భవ్యాలు అన్నారు. కోదాడ పట్టణంలోని కోర్టు ఆవరణలో గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కోదాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం న్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి నిర్వహిస్తున్న క్రీడా పోటీలను అధ్యక్షులు ఎస్ఆర్‌కే మూర్తితో కలిసి ప్రారంభించారు. క్రీడలు ఐకమత్యం, స్నేహభావం పెంపొందించడంతోపాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. ఒత్తిడి నుంచి బయటపడేందుకు న్యాయవాదులు, సిబ్బంది క్రీడా పోటీల్లో పాల్గొనాలన్నారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు గణతంత్ర దినోత్సవం రోజున బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ చింతకుంట్ల రామిరెడ్డి, ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల రామిరెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సిలివేరు వెంకటేశ్వర్లు, గేమ్స్ సెక్రటరీ హేమలత, బాదే దుర్గ, దొడ్డ శ్రీధర్, ఈదుల కృష్ణయ్య, ఎండి.రియాజ్, కోదండపాణి, మల్లికార్జునరావు, ఎండి నసీర్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మల్టీలెవల్ మార్కెటింగ్ మోసాలను గుర్తించండి

(మొదటిపేజీ తరువాయి)

గొలుసుకట్టు మార్కెటింగ్‌లో ముందుగా చేరిన వారికి లాభాలు వస్తాయి ఆ తర్వాత చేరిన వారంతా తీవ్రంగా నష్టపోవాల్సిందే. ఇలాంటి నెట్వర్క్‌లో ఎవరు చేరొద్దు ఆయా సంస్థల నిర్వాహకులు, కంపెనీలు పెట్టే సభలు, సమావేశాలకు ఎవరు వెళ్ళవద్దన్నారు. సోషల్ మీడియాలో వచ్చే అబద్దపు ప్రకటనల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. అనుమానాస్పద ప్రకటనలు, వెబ్‌లింకులు, ఏపీకె ఫైల్స్ లాంటివి డౌన్లోడ్ చేయవద్దు, మోసపూరిత ప్రకటనలపై, ఆర్థిక మోసాలపై వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నంబర్ 1930, వాట్సప్ నంబర్ 8712672222 ద్వారా ఫిర్యాదు చేయాలని ఎస్పీ సూచించారు. మోసం జరిగిన వెంటనే ఫిర్యాదు చేస్తే నగదు తిరిగి పొందే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలో సైబర్ సెక్యూరిటి సెల్ డిఎస్పీ ఆధ్వర్యంలో సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు.

# నిజమైన లబ్ధిదారులను గుర్తించడంలో అధికారులు వైఫల్యం

## బిజెపి పట్టణ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్



చండూరు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఏర్పాటు చేసిన గ్రామసభలో నిజమైన లబ్ధిదారులను గుర్తించడంలో అధికారుల వైఫల్యం తేటతెల్లమైందని బిజెపి పట్టణ అధ్యక్షులు పందు ల సత్యం గౌడ్ ఆరోపించారు. మంగళవారం మున్సిపల్ పట్టణంలో పలుచోట్ల ప్రజాపాలన వార్డుసభలను పరిశీలించి ఆయన మాట్లాడారు. మున్సిపల్ పట్టణంలో ఒకటో వార్డులో అధికారుల సమన్వయ లోపంతో వార్డులలో ముందస్తు ఎలాంటి సమాచారం లేదన్నారు. నిజ మైన లబ్ధిదారులను గుర్తించడం లేదన్నారు. దీంతో పలుచోట్ల గొడ వలు జరిగి, లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ కొంతమంది అర్హత కలిగిన లబ్ధిదారులు పేర్లు రానప్పటికీ మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని అధికారులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఇది ఏమైనా నిజమైన లబ్ధిదారులు గుర్తించకుంటే బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# పాస్టర్ ఇరుగు సంసోనుకు పితృవియోగం



సూర్యాపేట రూరల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన ఇరుగు సంసోనుకు పితృవియోగం సందర్భంగా మంగళవారం ఆత్మీయ ఆదరణ కూడిక నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ డా దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ ఇరుగు మల్లయ్య మరణం ద్వారా పాస్టర్ ఇరుగు సంసోన్ కోడలు ఇరుగు సంగీత గొప్ప తండ్రిని కోల్పోయారన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట పాస్టర్స్ గౌరవ సలహాదారులు డబ్ల్యుయంఇ ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల డైరెక్టర్ రెవ డా పి జాన్‌మార్క్, సూర్యాపేట నియోజక వర్గ అధ్యక్షులు రెవ డా జలగం జేమ్స్, పాస్టర్స్ రెమిడాల రూబెన్, డా డి జాన్ ప్రకాష్, డా పందిమార్కు, తీగల జాన్సన్, నోముల హానోక్, మర్రి రాజు, ఆదిమల్ల సందీప్, జిల్లా శాంసన్, ఆదిమాళ్ళ హానోక్, పి కోర్నెలి, బోడ లూకా, మిట్టగడుపుల పురుషోత్తం, రెవెల్లి దానియేలు తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద బోధించిన సందేశాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలి

సూర్యాపేట టౌన్, మేజర్‌న్యూస్ : స్వామి వివేకానంద బోధించిన సందేశాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని ప్రముఖ ఆరోగ్య భారతి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్‌సి రంగాచార్యులు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని శ్రీరామకృష్ణ సేవా సమితిలో స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి మాట్లాడారు. స్వామి వివేకానంద ఆచరించి బోధించిన మానవ సేవయే మాదవ సేవ అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని సమాజానికి సేవ చేయాలన్నారు. సమితి ప్రాంగణంలో యువకులు క్రీడల కొరకు లయన్ రేపాల మదన్‌మోహన్ సహకారంతో లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట అధ్యక్షులు కొండపల్లి లక్ష్మారెడ్డి క్రీడాసామాగ్రిని రామకృష్ణ సేవా సమితి బాధ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డా. వీపూరి సుదర్శన్, పెండెం చంద్రశేఖర్, దొంగరి సోమయ్య, నాగవెళ్ళి ప్రభాకర్, అంతటి శ్రీనివాస్, కోనేటి వెంకన్న, రాగి భాస్కరాచారి, పెండెం స్వర్ణలత, అంతటి చంద్రకళ, రుద్రమ్మ, దుర్గాభవాని తదితరులు పాల్గొన్నారు.



# లక్ష డప్పులు, వేయి గొంతులు



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మంగళవారం ఎమ్మార్పీఎస్ మండల సమావేశం నిర్వహించారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధినేత మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7వ తేదీన నిర్వహించే లక్ష డప్పులు వెయ్యి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి పిలుపునిచ్చారు. అందులో భాగంగా చౌటుప్పల్ మండల కేంద్రంలోని జనవరి 26 తేదీన జరిగే 100 డప్పులతో ప్రదర్శన నిర్వహించుచున్నట్లు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల శాఖ అధ్యక్షులు బొడ్డు శ్రవణ్ తెలిపారు. వర్గీకరణ కోసం మద్దతు తెలిపే కళాబృందం ప్రదర్శనలో పాల్గొంటారని అన్నారు. అనంతరం చౌటుప్పల్, హైదరాబాద్ డప్పుల కమిటీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మీసాల గణేష్ సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన మండల అధ్యక్షులుగా ఉబ్బు ఉపేందర్, ప్రధాన కార్యదర్శిగా నక్క మహేష్, సాంస్కృతిక కార్యదర్శిగా బర్రె సుధాకర్, మున్సిపాలిటీ అధ్యక్షులుగా బద్రి గాలయ్యలను నియమించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఉదరి వెంకటేష్, మండల ఉపాధ్యక్షులు చీమ కండ్ల శ్రీనివాస్, మున్సిపల్ అధ్యక్షులు ఎర్ర శంకర్, వీహెచ్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బర్రె శంకర్, కళాకారులు లచ్చయ్య యాదగిరి విష్ణు మహేశ్ పరశురాం లింగస్వామి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరాహార దీక్ష



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండల పరిధిలోని మందోళ్లగూడెం గ్రామంలో స్థానికంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో మందోళ్లగూడెం, సింగరాయ చెరువు, తూర్పుగూడెం ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలపై మంగళవారం రిలే నిరాహార దీక్ష చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాల్లో అర్హులైన వారికి ఇండ్లు ఇళ్ల స్థలాలు రేషన్ కార్డు రైతుబంధు రైతు భరోసా అందే విధంగా చూడాలని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని కోరారు. మందుల గూడెం పాఠశాల నుంచి పర్రె బావి వరకు బిటి రోడ్డు నిర్మాణం చేయాలని తెలిపారు. స్థానిక పరిశ్రమంలో స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ బోరా నర్సిరెడ్డి, నాయకుల కొండ శ్రీశైలం, వెంకటేశం,చిర్క సంజీవరెడ్డి చింతల సుదర్శన్,తడక మోహన్ పొట్ట శ్రీను,నందిశ్వర్, లెనిన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# కొండపైన పుష్కరిణి చెంతగల ఆంజనేయ స్వామికి ఆకు పూజ

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో మంగవారం క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామి వారికి శాస్త్రోక్తంగా నాగవల్లి దళార్చనలు కొనసా గాయి. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి నిత్యారాధనలు జరిగాయి. విష్ణు పుష్కరిణి చెంత గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం పురోహితులు భార్గవాచార్యులు, అర్చకులు ఫణీంద్ర ఆచార్యులు మాన్య సూక్త పటణాలతో అభిషేకం నిర్వంహించారు. సింధూరం వివిధ రకాల పూల మాలలతో, వెయ్యి ఒకటి తమలపాకులతో స్వామిని అలంకరించి సహస్ర నామ పటణాలతో నాగవల్లి దలార్చన నిర్వహించారు. ప్రధాన ఆలయంలో స్వయంభూలను కవచం మూర్తులను పూజించిన అర్చకులు మండపంలో ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు.పాతగుట్టలో ఆంజనేయ స్వామికి ఆకు పూజ నిర్వహించారు. అనుబంధ రామలింగే శ్వరుడిని కొలిచి చర మూర్తులను పంచామృతాలతో అభిషేకించి బిల్వ పత్రాలతో అర్పించారు.

# అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు

### జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు



నూతనకల్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకాలకు అర్హత కలిగి ఉండి జాబితాలో పేరు లేనటువంటి ప్రతి ఒక్కరూ మీ గ్రామాలలో నిర్వహించే గ్రామసభలలో గాని, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కేంద్రంలో గాని దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు.మంగళవారం మండల పరిధిలోని టీక్యా తండ గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు హాజరై ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా,కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలకు అర్హులైన లబ్ధిదారుల జాబితాను ప్రదర్శించి మాట్లాడారు. జాబితా ప్రదర్శన అనంతరం అభ్యంతరాలను స్వీకరించిన తర్వాతనే జాబితాలను ప్రభుత్వానికి అందజేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు,వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికల ఎత్తుగడలో భాగమే ఈ గ్రామసభలు

### బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి బత్తుల విద్యాసాగర్



నూతనకల్, మేజర్‌న్యూస్ : రానున్న స్థానిక సంస్థల (సర్పంచ్) ఎన్నికల ఎత్తుగడలో భాగమే ఈ గ్రామసభల నిర్వహణ అని బిఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి బత్తుల విద్యాసాగర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత వంద రోజుల్లోనే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి సంవత్సరం దాటినప్పటికీ అమలు చేయకపోగా ప్రభుత్వంపై ప్రజల్లో వస్తున్న తీవ్రమైన వ్యతిరేకతను నేడు డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ,గ్రామసభల పేరుతో ప్రజలను మభ్యపెడుతూ వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడం కోసం నేడు గ్రామాలలో గ్రామసభలు నిర్వహించడం వెనక ఆంతర్యాన్ని ప్రజలందరూ గమనిస్తున్నారని, ప్రజాపాలన పేరుతోటి నేడు రేషన్ కార్డులు, రైతు భరోసా,ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పేరుతో లబ్ధిదారుల్ని మోసం చేస్తూ రాజకీయంగా అనర్హులను ఎంపిక చేసుకుని నిజమైన లబ్దారుల్ని మోసం చేస్తున్నారని ఆత్మీయ భరోసా పేరుతో ఇష్టం వచ్చిన వారి పేర్లను జాబితాలో చేర్చి అసలైన వారిని పక్కన పెట్టారన్నారు. గతంలో రేషన్ కార్డుల కోసం మీ సేవల ద్వారా ప్రజా పాలన దరఖాస్తుల ద్వారా అప్లై చేసుకున్న వారందరికీ రేషన్ కార్డులు అందే విధంగా చూడాలని, ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, ఆత్మీయ భరోసాలో భాగంగా భూమిలేని నిరుపేదలకు ఆత్మీయ భరోసా అందించాలని, రైతు భరోసా పథకం కింద సేద్యంగానీ భూములను గుర్తించకుండా సేద్యం చేస్తున్న భూములను సేద్యంగానీ భూములుగా గుర్తిస్తున్నారని దీనివల్ల ఎకరం లోపు,అర ఎకరంలోపు రైతులు అనర్హులుగా మిగులుతున్నారన్నారు.ఇందులో అధికారులు రాజకీయ జోక్యం నివారించాలని తప్పుడు నివేదికలతో రైతులను ఆగం చేస్తే ఊరుకోమని,ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికే సంవత్సరం గడుస్తున్న ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో పూర్తిస్థాయిలో వైఫల్యం చెందిన విధానాన్ని సరిదిద్దుకొని వెంటనే మేనిఫెస్టోలో పేర్కొన్నటువంటి 420 హామీలను అమలులో ప్రజలందరికి అన్ని రకాల సంక్షేమ కార్యక్రమాల్ని అందే విధంగా చూడాలని లేనియెడల ప్రజలందరిని ఐక్యం చేసి ప్రభుత్వాన్ని నిలదీస్తామని వెంటనే గ్రామ సభల ద్వారా నిజమైన లబ్ధిదారులు ఎంపిక చేసి అనర్హులను తొలగించాలని, రాజకీయ జోక్యం లేకుండా అందరికీ అన్ని రకాల పథకాలను అందేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# చెవిలో పువ్వుతో రైతుల వినూత్న నిరసన



రాజపేట, మేజర్‌న్యూస్ : రాజపేట మండలంలోని ఉన్న అన్ని గొలుసు కట్టు చెరువులకు కాళేశ్వరం జలాలతో నింపి ఇక్కడి రైతాంగాన్ని ఆదుకోవాలని రైతులు జేఏసీగా ఏర్పడి గత నాలుగు రోజులుగా వివిధ రూపాల్లో నిరసన వ్యక్తం చేస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం చెవులో పువ్వులు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ జస్వంత్ మాట్లాడుతూ గంధమల్ల చెరువు నుండి రాజపేట మండలం నుండి పొట్టిమర్రి వాగు ద్వారా నీరు కిందికి పోతుంటే ఆ నీటిని చూసి రాజపేట మండల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, మల్లన్న సాగర్ 15వ ప్యాకేజీ ద్వారా మల్లగూడెం చెరువు నీరు చేరుకుంటే మండలంలోని అన్ని చెరువులు నిండుతాయని, గతంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఇచ్చిన హామీనినిలబెట్టుకోవాలని, భూగర్భజాలలు అడుగంటి పోయాయని చెరువులు నింపి ఇక్కడి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష రైతు జేఏసీ నాయకులు,రైతులు పాల్గొన్నారు.

### కన్నుల పండుగగా రమణీయంగా

# శ్రీవారి నిత్య కళ్యాణ మహోత్సవం

భువనగిరి, మేజర్‌న్యూస్ : కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు అనంతనామధేయుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను నిర్వహించారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు. ఉదయం 10:30 ని లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పట్టు పీతాంబరాలు ధరింపజేసి సువర్ణభరిత వజ్రాభరణాలతో,సుగంధభరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అర్చక స్వాములు శ్రీవారి వైభవోత్సవ మండపంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు.



# తెలంగాణ రాష్ట్ర స్థాయి సివిల్ సర్వీసెస్ సెలక్షన్ ట్రయల్స్



భువనగిరి, మేజర్‌న్యూస్ : 2024-25 సం,,లో భారత ప్రభుత్వము నిర్వహిస్తున్న అల్ ఇండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్‌కు సంబంధించి తెలంగాణ రాష్ట్ర స్థాయి సివిల్ సర్వీస్ సెలక్షన్ ట్రయల్స్ ఈ క్రింద చూపబడిన వివిధ క్రీడ అంశములలో 21-01-2025 వ తేదిన జిల్లా స్థాయి పోటి లు జిల్లా కలెక్టర్ గారి కార్యాలయ ఆవరణలో ఎంపికలు నిర్వహించినారు. 1.అథ్లెటిక్స్(స్త్రీ,పు) 2. క్రికెట్ 3.చెస్(స్త్రీ, పు) 4. క్యారమ్స్(స్త్రీ, పు) 5. హాకీ (స్త్రీ,పు) 6. పవర్ లిఫ్టింగ్ (స్త్రీ,పు) 7. స్విమ్మింగ్ (స్త్రీ,పు) 8. టేబుల్ టెన్నీస్(స్త్రీ,పు) 9. వాలి బాల్(స్త్రీ,పు) 10. వెయిట్ లిఫ్టింగ్ (స్త్రీ,పు) 11. Wrestling, Greeco Roman 12. బెస్ట్ ఫిజిక్, 13.ఖోఖో, 14. యోగా, ఇందులో బాగంగా ఈ క్రీడల అంశముల లో వివిధ ప్రభుత్వ శాఖలలోపనిచేయుచున్న సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్ జిల్లా స్థాయి క్రీడలలో 60 మంది ప్రభుత్వ ఉద్యోగులు, 14 క్రీడలకు సంబంధించి పాల్గొన్నారు. అందులో ఎక్సైజ్ శాఖ, విద్యాశాఖ, రెవిన్యూ శాఖ, ఆరోగ్యశాఖ, పశుసంవర్ధక శాఖ మొదలగు శాఖలకు సంబంధించిన క్రీడలలో ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నట్లు జిల్లా యువజన క్రీడ అధికారి కే ధనంజయ తెలిపారు.

# 24/7 నిత్యం ప్రజల్లో ఉంటు ప్రజాసేవ చేస్తున్న బాలన్నా

చింతపల్లి, మేజర్‌న్యూస్ : దేవరకొండ పట్టణ పరిధిలోని ఎమ్మెల్యే అధికారిక క్యాంప్ కార్యాలయంలో దేవరకొండ నియోజక వర్గంలోని వివిధ గ్రామాలకు సంబందించిన 107 మంది బాధితులకు మంజూరైన రూ.40లక్షల 13వేల రూపాయలు సీఎం సహాయనిది చెక్కులను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తుందన్నారు. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు, వైద్య చికిత్సల కోసం లేదా అత్యవసర సమయంలో ఆర్థిక సహాయం అవసరమైన సందర్భాల్లో సీఎం సహాయనిధి ద్వారా అందిస్తున్న సాయాన్ని వారు విశేషంగా కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, ప్రతి పేద కుటుంబానికి అండగా నిలబడే విధంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని వారు వెల్లడించారు, సీఎం సహాయనిధి పథకం కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాకుండా, సంక్షోభ సమయాల్లో ప్రజలకు ఆశాకిరణంగా ఉంటుందన్నారు. ఈ నిధి ద్వారా అనేక కుటుంబాలకు జీవనోపాధి కోసం మద్దతు లభిస్తోందని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజల అవసరాలను గుర్తించి తక్షణ సహాయం అందించే ఈ విధానం, రాష్ట్రంలోనే ప్రత్యేకమైనదని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లబ్ధిదారులు తమకు అందించిన సాయానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలిపారు. చివరిగా, ప్రజల సంక్షేమం కోసం మరింత సమర్థంగా పనిచేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, అందరూ కలిసి రాష్ట్రాభివృద్ధికి తోడ్పడాలని ఎమ్మెల్యే బాలు నాయక్ పిలుపునిచ్చారు. అనంతరం చింతపల్లి మండలానికి సంబంధించిన కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కులను 10 మంది లబ్దిదారులకు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మాజి ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, వడ్త్య దేవేందర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అంగిరేకుల గోవర్ధన్, యువజన నాయకులు, అనుబంధ సంఘ నాయకులు, మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులందరికీ సంక్షేమ అభివృద్ధి ఫలాలు : ఎమ్మెల్యే

దేవరకొండ, మేజర్‌న్యూస్ : దేవరకొండ పట్టణ పరిధిలోని 5వ వార్డులో, మండల పరిధిలోని శక్కు తండ గ్రామంలో నిర్వహించిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అర్హత కల్గిన వారి జాబితా ఆమోదించుకొనుట కొరకు గ్రామ సభ నిర్వహణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలునాయక్. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 4 పథకాలు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా విషయంలో ప్రజలు ఎవరు అందోళన చెందవద్దు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల లబ్ధి జరుగుతుంది. ఈరోజు నుండి గ్రామాల్లో గ్రామ సభలు, వార్డు సభలు జరుగుతుండడంతో అక్కడికి వెళ్లి అధికారుల వద్దకు రేషన్ కార్డులు రానివారు కానీ, ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక విషయంలో గ్రామ సభల్లోనే ఎంపిక చేయనున్నారు. ఎవరికైనా అర్హత ఉండి రానివారు ఉంటే గ్రామ సభలో అప్లికేషన్‌లు పెట్టుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలు ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దు. వారు గత 10 సంవత్సరాల్లో ఒక్క రేషన్ కార్డు అయినా ఇచ్చారా...? రైతు భరోసా పథకం ద్వారా ప్రస్తుతం ఉన్న 10 వేల రూపాయలను 12 వేలకు పెంచడం జరిగింది. దేశంలోనే మొదటి సారిగా భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలకు 12 వేలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రజా సంక్షేమ పథకాలు అందిస్తుంది. ఇప్పటికే ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500కి గ్యాస్ ఆరోగ్యశ్రీని 5-10 లక్షలకు పెంచుకున్నాం. రైతులకు 2 లక్షల లోపు రైతు రుణమాఫీ చేశాం. ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. సన్న వడ్లకు 500 బోనస్ ఇచ్చాం.. గతంలో ఎప్పుడు లేని విధంగా ధాన్యం సేకరణ చేసిన 48 గంటల్లోపు రైతుల ఖాతాలో డబ్బులు జమ చేశాం. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇప్పటికే అమలు చేస్తున్న పథకాల మాదిరి ఈనెల లోనే మరో 4 పథకాలు ప్రారంభం కానున్నాయి. ప్రజలు ఎవరు అధైర్యపడవద్దు..





అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు వర్తిస్తాయి. గ్రామాల్లో నేటి నుండి గ్రామ సభలు జరుగుతుండడంతో ఎవరికైనా అర్హత ఉండి రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారుల ఉంటే అధికారులకు మీ పూర్తి సమాచారాన్ని ఇవ్వాలి. కింది స్థాయిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రేషన్ కార్డుల, ఇందిరమ్మ ఇళ్ల పై జరుగుతున్న తప్పుడు సమాచారం పై ప్రజల్లో అవగాహన కల్పించాలి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖన్, మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యునూస్,కౌన్సిలర్ వడ్త్య దేవేందర్ నాయక్, ఆర్డీవో రమణా రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సుదర్శన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొర్ర రాంసింగ్ నాయక్, మండల ప్రత్యకాధికారి శ్రీ లక్ష్మి, టీం లీడర్ ఏఇ హుస్సేన్ నాయక్, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, ఏఇఓ అపర్ణ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ కొండల్, మాజి సర్పంచ్ సీత్యానాయక్, అంజయ్య, నాయకులు లక్ష్మణ్ నాయక్, రమేష్, లచ్చీరాం, అలా, సేవ్యా, బాలజి, శివ, ఉప సర్పంచ్ చిన్న నాయక్ పాల్గొన్నారు.

# సర్వేంద్రియానాం నయనం ప్రధానం : ఎమ్మెల్యే



మునుగోడు, మేజర్‌న్యూస్ : సర్వేంద్రియానాం నయనం ప్రధానం అని ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.జనవరి 19న మునుగోడు లోని తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో మొదటి విడత ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించిన సందర్భంగా వైద్య శిబిరంలో మొత్తం 1058 మంది కంటి పరీక్షలు చేసుకున్నారు. ఈ వైద్య పరీక్షలో 500 మందికి ఆపరేషన్ అవసరమని డాక్టర్లు చెప్పగా వెంటనే గచ్చిబౌలిలోని శంకరా కంటి ఆసుపత్రిలో జనవరి 20న 100 మందికి కంటి ఆపరేషన్లు దగ్గరుండి చేయించారు. మంగళవారం వారిని ఆసుపత్రిలో కలిసి మిగతా 400 మందికి ఆపరేషన్లకు సిద్ధం చేశామన్నారు.మీ కంటి చూపు మెరుగు అయ్యేంతవరకు దగ్గరుండి చూసుకునే బాధ్యత నాది అంటూ ఆపరేషన్ చేయించుకున్న వృద్ధులకు భరోసా ఇచ్చారు. తనకు జన్మనిచ్చిన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకరా కంటి ఆసుపత్రి, ఫీనిక్స్ ఫౌండేషన్ సౌజన్యంతో నియోజకవర్గంలో ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తుమన్నారు.ఆసుపత్రికి వెళ్లిన రాజగోపాల్ రెడ్డి చూసి వృద్ధులు ఆనంద భాష్పాలతో హత్తుకునీ కన్న కొడుకుల్లాగా తమను చూసుకుంటున్న రాజగోపాల్ రెడ్డినీ చూసి చేతులెత్తి నమస్కరిస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఫీజురియంబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలి

## బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు



సూర్యాపేట, మేజర్‌న్యూస్ ః గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు 4వేల కోట్లను తక్షణమే విడుదల చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన జిల్లా కేంద్రంలోని ఆ సమితి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సాంఘీక సంక్షేమ హాస్టల్స్‌లలో మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని, స్వాతంత్ర్యం వచ్చి 78 ఏండ్లు దాటినప్పటికి తెలంగాణ ఏర్పడి 10 ఏండ్లు దాటినప్పటికి ఇప్పటికే అనేక హాస్టళ్ళు అద్దె భవనాల్లో ఉండడం సిగ్గు చేటన్నారు. ఇప్పటికే అనేక బాలిక హాస్టల్లో తగు విధంగా మరుగుదొడ్ల సౌకర్యం లేదని, అనేక ప్రభుత్వ బాలికల పాఠశాలలో 500 మంది విద్యార్థినులకు కేవలం ఒకే ఒక మరుగుదొడ్డి ఉన్న బాధాకరమైన పాఠశాలలు తెలంగాణలో కోకొల్లలుగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత తెలంగాణ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండి రాష్ట్రంలో ఉన్న సాంఘీక సంక్షేమ హాస్టల్స్‌కు సున్నాలు కూడా వేయించలేదన్నారు. ఈ ప్రభుత్వమైనా హాస్టళ్ల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపూలని కోరారు. మహాత్మా జ్యోతిరావుపూలే విదేశీ విద్య ఓవర్సీస్ మంజూరు సంఖ్య పెంచాలని, అందుకు తగ్గ నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన మేరకు ఫీజురియంబర్స్‌మెంట్ బకాయిలతో పాటు పదివేల ర్యాంకు నిబంధనలు ఎత్తివేస్తామని, ఫీజురియంబర్స్ మెంట్ నిధులు స్కాలర్‌షిప్ గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతి మూడు నెలలకు ఒకసారి చెల్లిస్తామని, పెరిగిన ధరల ప్రకారం ప్రతి ఏటా స్కాలర్‌షిప్‌లు, మెస్ ఛార్జీలు పెంచుతామని, ప్రైవేటు యూనివర్సిటీలలో సామాజిక రిజర్వేషన్లు అమలు చేస్తామని ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో బీసీ హక్కుల సాధన సమితి సూర్యాపేట జిల్లా నాయకులు బూర వెంకటేశ్వర్లు, గోపగాని రవి, నిమ్మల ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

## క్యాట్ ఫలితాల్లో

# శ్రీ చైతన్య విద్యార్థులు ప్రభంజనం



నల్గొండ అర్బన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ పట్టణంలోని శ్రీరామ్‌నగర్ కాలనీలో శ్రీ చైతన్య పాఠశాలలో అంతర్జాతీయ ఒలంపియా సంస్థ వారు నిర్వహించే నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్ ఫలి తాలలో నల్గొండ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు 38 మంది ఉత్తమ ప్రతిభను కనబరిచారు. వీరిలో ఐదుగురు విద్యార్థులకు నగదు బహుమతి 2000,1000 రూపాయలు గెలు పొందారు. 33 మంది విద్యార్థులు గోల్డ్ మెడలు ప్రశంస పత్రం సాధించారు. పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్లు, శ్రీవిద్య, నాగేంద్ర, కోఆర్డినేటర్ జయ రాజ్, నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు శేషుబాబు, డీన్ శేఖర్ వర్మ, సాయి రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

# కంచర్ల భూపాల్ రెడ్డిని అరెస్ట్ చేసి నాంపల్లి స్టేషన్‌కు తరలింపు



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డిని అరెస్ట్ చేసి నాంపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించిన సందర్భంలో నాంపల్లి పోలీస్ స్టేషన్‌లో పరామర్శించిన జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్, మాజీ జడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య, ఫైళ్ల శేఖర్ రెడ్డి.

# విద్యాలయానికి విద్యుత్ సామాగ్రి అందజేత

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యాభ్యాసం చేసిన రావుల స్వామి వారి కుమారుడు రావుల శివ విద్యుత్ సమస్యలతో పాఠశాల విద్యార్థులు ఇబ్బంది ఎదుర్కొంటున్న సమస్య తెలుసుకొని మంగళవారం పాఠశాలకు విద్యుత్ సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు భార్గవి మాట్లాడుతూ విద్యనభ్యసించిన పాఠశాలకు విద్యుత్ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులకు దృష్టిలో పెట్టుకొని ఫ్యాన్లు, ట్యూబ్ లైట్‌లు, సర్వీస్ వైర్, వైరింగ్ పైప్స్ మొదలగు సామాగ్రిని అందజేయడం పట్ల వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కేతరాజు అచ్చయ్య, పందుల రాజేష్, సామకూర యాదయ్య, ఇప్ప వెంకటేష్, బత్తుల లింగస్వామి, ఊదరి మహేష్, బొల్లమోని శ్రీకాంత్, కేతరాజు శ్రీకాంత్, సామకూర మధు, రావుల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



దేవరకొండ, మేజర్‌న్యూస్ : సూర్య దినపత్రిక 2025 క్యాలెండరును మంగళవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, నేనావత్ కిషన్ నాయక్ తన నివాసంలో సూర్య రిపోర్టర్ బోయినీ చంద్రమౌళితో కలిసి సూర్య దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా సూర్య దినపత్రిక ముందుకు సాగుతుందని, సమాజాన్ని చైతన్యపరిచే కథనాలను ఎన్నో ప్రచురిస్తూ, సూర్య దినపత్రిక పత్రికా రంగంలో ప్రముఖ భూమిక పోషిస్తుంది ఆయన అన్నారు. నిజాన్ని నిర్భయంగా రాసే సూర్య విలేకరులను అభినందించారు. కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత నిబంధనల పై అవగాహన

### నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు, ఎస్.కె.జిలాని



చిలుకూరు, మేజర్‌న్యూస్ : ఆటో డ్రైవర్లు రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటించి ప్రమాదాలు జరగకుండా చూడాలని కోదాడ మోటార్ వాహనాల ఇన్స్‌పెక్టర్ ఎస్.కె.జిలాని, ఎస్ఐ రాంబాబు గౌడ్‌లు అన్నారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవంలో భాగంగా చిలుకూరు మండల కేంద్రంలో మంగళవారం ఆటో డ్రైవర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రయాణికులను సురక్షితంగా తమ గమ్య స్థలాలకు చేర్చాలని రాంగ్ రూట్లో వాహనాలు నడపరాదని సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని మద్యం సేవించి వాహనాలు నడపరాదని అతివేగంగా డ్రైవింగ్ చేయనని పరిమితికి మించి జనాన్ని ఎక్కించనని ఎదురొచ్చే వాహనాలను అంచనా వేసి ప్రమాదాలు జరగకుండా చూస్తామని డ్రైవర్ల తోటి ప్రమాణం చేయించారు ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె.ఫాష, సొందు మియా, ఎన్.పవన్, సోమయ్య, వీరబాబు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకారం

### – సరోజమ్మ



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : తెలంగాణ గురుకుల విద్యాలయాల సంస్థ 2025-26 విద్యా సంవత్సరం జనరల్ గురుకులలకు గాను 5వ తరగతి ప్రవేశాల కోసం ఉమ్మడి పరీక్ష నిర్వహిస్తుందని చౌటుప్పల్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సరోజమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ గురుకులల్లో చేరండి విద్యావంతుల విజేతలుగా నిలవండని అన్నారు. పరీక్షల దరఖాస్తుని https:/tgcet.cgg.gov.in ద్వారా ఆన్‌లైన్‌లో సమర్పించాలని తెలిపారు. దరఖాస్తుకు కావలసినవి కులము సర్టిఫికెట్ నెంబరు, ఆదాయం సర్టిఫికెట్ నెంబర్, ఆధార్ కార్డు నెంబరు, బర్త్ సర్టిఫికేట్, ఫోటో అని తెలియజేశారు.

# యువజన కాంగ్రెస్‌తోనే పార్టీలో ఉన్నత స్థానం లభిస్తుంది

### మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి



సూర్యాపేట, మేజర్‌న్యూస్ ః యువజన కాంగ్రెస్‌తోనే కాంగ్రెస్ పార్టీలో ఉన్నత స్థానం లభిస్తుందని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తం రెడ్డిలు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని వైట్‌హౌజ్‌లో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా కే బోల్ సీజన్-5 పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువజన కాంగ్రెస్‌లో కష్టపడి పనిచేసిన వారికి భవిష్యత్‌లో కాంగ్రెస్ పార్టీలో ఉన్నతమైన గుర్తింపు లభిస్తుందన్నారు. భారత యువజన కాంగ్రెస్‌కు మూలమైన యువశక్తిని వెలికి తీసేందుకు యంగ్ ఇండియా కే బోల్ సీజన్-5 కార్యక్రమం గొప్ప అవకాశమన్నారు. ఇంతటి మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందున యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్‌ను వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ చింతమళ్ళ రమేష్, పట్టణ పార్టీ అధ్యక్షులు ఎండి అంజద్‌అలీ, నల్లగొండ పార్లమెంట్ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కుమ్మరికుంట్ల వేణుగోపాల్, నియోజక వర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జావేద్ బేగ్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తంగెళ్ళ కరుణాకర్ రెడ్డి, నాయకులు రావుల రాంబాబు, పందిరి మల్లేష్, జమండ్ల సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిసిరోడ్లు, డ్రైనేజీ పనులకు రూ.17కోట్లు మంజూరు



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి సహకారంతో మున్సిపాలిటి పరిధిలో సిసిరోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు రూ.17కోట్లు మంజూరైనట్లు మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ తెలిపారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో పాలకవర్గ జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మున్సిపాలిటి పరిధిలో అన్ని వార్డులలో అభివృద్ధి పనులు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం మున్సిపాలిటికి సంబందించిన 21 అంశాలను సభ్యులు ఆమోదించి తీర్మానం చేశారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అలక సరిత, కమిషనర్ యడవెల్లి అశోక్‌రెడ్డి,కౌన్సిలర్లు కొణతం చిన్నవెంకటరెడ్డి, రణపంగ నాగయ్య, షేక్ షెహనాజ్, షేక్ భాషా,తాళ్లూరి సాయిరాం, కొదమ గండ్ల సరిత, బాణోతు లలిత, సుగుణ, బైరెడ్డి జితేందర్‌రెడ్డి, వేమూరి నాగవేణి, సులోచన, కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఆర్టిజన్ కార్మికులనుఆదుకొవాలి

తిరుమలగిరి:- తెలంగాణ రాష్ట్ర ఆర్టిజన్ కన్వర్షన్ జేఏసీ రిలే నిరహార దీక్షలు 2వ రోజుకు చేరాయి. ఈదీక్షకు మద్దతుగా సిపియం పార్టి సూర్యాపేట జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు ములకపల్లి రాములు సంఘీభావం తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిజన్ కార్మికుల డిమాండ్‌లను ప్రభుత్వం అంగీకరించి వారిని ఆదుకోవాలని కోరారు. విధ్యుత్ సంస్థలొ దాదాపు 20 వేల మంది ఆర్టిజన్‌లు పనిచేస్తున్నారని,వారికి ఏపిఎస్పి రూల్స్ అమలు చేయాలని, ఆర్టిజన్‌లను కన్వర్షన్ చేసే వరకు జేఎల్‌ఎం,జెపిఎ,జూనియర్ అసిస్టెంట్,సబ్ ఇంజనీరింగ్ పోస్టుల నోటిపికేషన్‌లు వేయవద్దని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆర్టిజన్ కార్మికులకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేసి, 5సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి ఆర్టిజన్ కార్మికునికి ఇంక్రిమెంట్ల్ గ్రేడ్ ప్రమోషన్ల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మా దీక్షలకు సంఘీభావం తెలిపిన వివిధ కార్మిక జెఏసీలకు ధన్యవాదలు తెలిపారు. ఈకార్యక్రమలొ టివిఎస్ జెఏసి చైర్మన్ మేడే మారయ్య, కన్వినర్ గోపికృష్ణ,సూర్యాపేట జిల్లాకన్వినర్‌దయాకర్‌రెడ్డి, బుచ్చిమల్లు, యాకయ్య తదితరులుపాల్గోన్నారు.

# భిక్షమ్మరెడ్డి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ ః మలిగిరెడ్డి భిక్షమ్మరెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు అని మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మూలగుండ్ల సీతారాంరెడ్డి, మాజీ జడ్‌పిటిసి బచ్చలకూరి మట్టయ్యలు అన్నారు.మంగళవారం మండల పరిధిలోని కల్మల్‌చెర్వు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మలిగిరెడ్డి భిక్షమ్మరెడ్డి (80) అనారోగ్యంతో మృతిచెందాడు. గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వారు భిక్షమ్మరెడ్డి మృతదేహంపై కాంగ్రెస్ జెండాను ఉంచి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆదిరె డ్డి,సైదులు,అనంతు కృష్ణ, రవి, మూలగుండ్ల సుధాకర్‌రెడ్డి,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బొల్లికొండ రామయ్యకి నివాళులర్పించిన ఉపాధ్యాయ సంఘం నాయకులు



చివ్వెంల, మేజర్‌న్యూస్ ః మండల పరిధిలోని గుంజలూరు గ్రామానికి చెందిన మాజీ ఏజీఎం బొల్లికొండ రామయ్య గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం ఆయన స్వగ్రామంలో మృతి చెందారు. ఆయనకి ఉపాధ్యాయ సంఘం నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ఆయన కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపి మాట్లాడారు. ఆయన మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటన్నారు. కుటుంబాన్ని పరామర్శించిన వారిలో సీనియర్ ఉపాధ్యాయ సంఘం నాయకులు బొల్లికొండ కోటయ్య, నాయకులు మాజీ ఉపసర్పంచ్ పెద్ద అంజయ్య గౌడ్, మాజీ వార్డుమెంబర్ బొల్లికొండ సైదులు, వీరబోయిన వీరయ్య, దొనకొండ వెంకటయ్య, కొప్పు ఉపేందర్, లక్ష్మయ్య, నాగార్జున ఉన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు తెలిపిన ఎస్ఐ



మంగళవారం గుర్రంపోడ్ సెంటర్లో గుర్రంపోడ్ ఎస్ఐ మధు, మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ గుర్రంపోడ్ గ్రామ ప్రజలకు ట్రాఫిక్ సంబంధించిన నియమాలు నిబంధనలు వివరించడం జరిగింది. మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ లేకుండా వాహనం నడపడం వల్ల జరిగే అనర్థాలను సవివరంగా చెప్పడం జరిగింది.

సూర్య



# ఊరూరా గ్రామ సభలు

తిరుమలగిరి:- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26న చేపట్టే ప్రతిష్టాత్మకమైన ఫథకాలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతుభరోసా,ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డుల జారి వంటి పథకాల పై ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని ఉద్దేశ్యంతో ఊరూర గ్రామ సభలు నిర్వహించాలని ఆదేశాలతో తిరుమలగిరి మండలంలోని జలాల్‌పురం తాటిపాముల,గుండెపురి,తొండ,చింతలకుంట తండ,కన్నారెడ్డికుంట తండ గ్రామాలలొ అదికారులు గ్రామసభలు నిర్వహించారు. ఈ సభలో ప్రభుత్వం చేపట్టే పథకాలకు అర్హులైన లబ్ధిదారుల జాబితాను గ్రామ సభలల్లో పెట్టి ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించారు. ఎవరైన లబ్దిదారుల జాబితాలో పేర్లు లేనట్టయితే ధరఖాస్తు చేసుకొవాలని గ్రామ ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ హరిప్రసాద్,ఎంపిడివో లాజర్,ఎంపివో,ఆర్ఐలు,గ్రామ కార్యదర్శులు,ఎపిఎం,ఫీల్డ్ అసిస్టెంట్‌లు,జూనియర్ అసిస్టెంట్‌లు, ఎఎన్ఎంలు, అంగన్వాడిలు , ఆశావర్కలు, గ్రామ ప్రజలు , తదితరులు పాల్గోన్నారు.

***హుజూర్‌నగర్‌రూరల్ :*** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఈ నెల 26 నుండి అమలు చేయనున్న రైతుభరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్‌కార్డులు వంటి నాలుగు పథకాలకు ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని అర్హులైన వారు ప్రజాపాలన వార్డు సభల్లో దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చనవి,వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డిలు కోరారు. మంగళవారం మున్సిపాలిటి పరిధిలోని 1 నుండి 7వ వార్డులో నిర్వహించిన ప్రజాపాలన వార్డు సభల్లో వారు పాల్గొని నాలుగు పథకాలకు దరఖాస్తు చేసుకున్న అర్హుల జాబితాను పరిశీలించారు.నాలుగు పథకాలకు సంబంధించి అర్హులైన లబ్ధిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ నాలుగు పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకుని ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చే సుకోవాలని కోరారు. ఈ నెల 21 నుండి 24వ వరకు నిర్వహించే ప్రజాపాలన వార్డు సభల్లో అందుబాటులో లేని వారికి మున్సిపాలిటిలోని హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి ఆ తరువాత కూడా దరఖాస్తులు స్వీకరించనున్నట్లు వారు తెలిపారు.కార్యక్రమంలో సులువ చంద్రశేఖర్,పగిడి నాగేంద్రబాబు, కడియాల రామకృష్ణ, మున్సిపల్,వ్యవసాయ అధికారులు, సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

***పాలకవీడు :*** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఈనెల 26 నుండి అమలు చేయబోయే రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,నూతన రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి నాలుగు పథకాలకు అర్హులైన వారిని గుర్తించి అందచేస్తామని తహసీల్దార్ కమలాకర్ తెలిపారు. మంగళ వారం మండల పరిధిలోని జాన్‌పహడ్ గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన ప్రజాపాలన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. నాలుగు పథకాలకు అర్హులైన లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు.నాలుగు పథకాలకు గాను 125 దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్.వి సుబ్బారావు, సైదానాయక్, పేరూరి నాగయ్య, శేషు,శ్రీకాంత్ పాల్గొన్నారు.

21హెచ్ఎన్ఆర్ 8 దరఖాస్తులను స్వీకరిస్తున్న ప్రత్యేక అధికారి శ్యాంసుందర్‌ప్రసాద్

***గరిడేపల్లి :*** అధికారులు సమన్వయంతో పనిచేసి అర్హులను గుర్తించాలని మండల ప్రత్యేక అధికారి శ్యాంసుందర్ ప్రసాద్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు మండలంలోని గడ్డిపల్లి, కీతవారిగూడెం, సర్వారం, గానుగబండ, కట్టవారిగూడెం, లక్ష్మీపురం గ్రామాలలో అధికారులు గ్రామసభలు నిర్వహించారు. గడ్డిపల్లిలో జరిగిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 26 నుండి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలకు ఈ నెల 24 వరకు గ్రామసభలు నిర్వహించి అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సర్వారం గ్రామానికి చెందిన బుడి రమేష్ అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప జేయాలని గ్రామసభలో అధికారులను నిలదీశారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పెండెం శ్రీనివాస్‌గౌడ్, త్రిపురం అంజన్‌రెడ్డి, తహసీల్దార్ బండ కవిత, ఎంపిడివో సరోజ, ఎంఈవో చత్రునాయక్, పిఆర్ ఏఈ కళ్యాణ్, ఏఈవో ప్రీతమ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు నాగేశ్వరరావు, సాయిబాబా, నాగరాజు, సతీష్,బాలాజీ, విజయ్‌కుమార్, ప్రజలు పాల్గొన్నారు.

***మునుగోడు :*** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయనీ మునుగోడు తహసిల్దార్ ఎం.నరేందర్, మండల అభివృద్ధి అధికారి టీ.శాంత కుమారిలు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలో అమలు చేయడానికి జిల్లా కలెక్టరు ఇలా త్రిపాఠీ ఆదేశానుసారం మంగళవారం మండలంలోని ఏడు గ్రామ పంచాయతీలలో గ్రామ సభలు నిర్వహించారు. సోలిపురంలో మండల తహసీల్దార్ ఏమ్.నరేందర్ ప్రారంభించగా మునుగోడులో ఎంపిడిఓ టీ.శాంత కుమారి, జమస్థాన్ పల్లిలో డీపీఓ వెంకయ్య, ఊకొండిలో డిప్యూటీ తహసిల్దార్ నెలపట్ల నరేష్, కిస్టా పురంలో మండల వ్యవసాయ అధికారి ఏస్.పద్మజ, గంగోరి గూడెంలో ఆర్‌డబ్లుఏస్ ఏ.ఈ మణిదీప్, పలివేలలో మండల పరిషత్ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌లు ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వము అమలు చేయునున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు పథకాల గురించి గ్రామసభలో ఆయా టీం సభ్యులు చదివి వినిపించారు.ఎవరికైనా సంక్షేమ పథకాలలో అనర్హులకు లబ్ది చేకూరుతుందని తెలిసిన వ్రాత పూర్వకంగా రాసి ఇవ్వాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈ సిద్ధార్థ, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం.నరసింహ, మౌనిక ఎనర్జీఎస్ ఇంజనీర్ మల్లేష్, పంచాయతీ కార్యదర్శులు, పీ.రాజశేఖర్ రెడ్డి ,శ్రీనివాస్,వెంకటేష్,మానస, సరిత,రమేష్,గీత, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు నిరంతర పక్రియ ఏ ఒక్క లబ్దిదారుడు ఆందోళన చెందవద్దని జిల్లా పంచాయతీ అధికారి పి.కొండయ్య అన్నారు. మంగళవారం మునుగోడు మండలంలోని జమస్తాన్ పల్లిలో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం సంక్షేమ పథకాలను అమలు చేయడానికి క్షేత్ర స్థాయిలో ఏర్పాటు చేసిన గ్రామ సభలలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ నెల 26 నుంచి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు సంక్షేమ పథకాల వివరాలను గ్రామ సభలో లబ్దిదారులకు చదివి వినిపించారు.ఆయా గ్రామాల ప్రజలు ఏమైనా అభ్యంతరాలు ఉంటే గ్రామ సభల్లో అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతి అధికారి కే.స్వరూప రాణి, మండల ఆర్.ఐ రామచంద్రయ్య, వెటర్నరీ డాక్టర్ వెంకన్న, పంచాయితీ కార్యదర్శి సరిత,రైతులు పాల్గొన్నారు.

***చౌటుప్పల్ :*** ప్రజాపాలనలో భాగంగా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ప్రజలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల గురించి చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు వివరించారు. పట్టణ కేంద్రంలోని వివిధ వార్డులో ఏర్పాటు చేసిన వార్డు గ్రామసభలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో నాలుగు సంక్షేమ పథకాలు అమలకు శ్రీకారం చుట్టింది తెలిపారు. రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు నిజమైన లబ్ధిదారులు ఎంపిక పారదర్శకత ప్రాధాన్యమిస్తూ జనవరి 21 నుండి 24 వరకు వార్డు సభల ద్వారా లబ్ధిదారులను గుర్తించడం జరుగుతుంది అని తెలిపారు. ప్రజలు ఎవ్వరు కూడా అపోహలు నమ్మొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి, కౌన్సిలర్ ఎండీ బాబా షరీఫ్, విజయలక్ష్మి బాలరాజు, షాదీ ఖానా చైర్మన్ కరీం, చోటే బాయ్, వెంకటేశం నాయకులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వార్డు సభలలో భాగంగా 7,9 వార్డులలో సభలు నిర్వహించారు. ఈ సభలకు చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలతో మమేకమై ప్రజాపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహ రెడ్డి, కౌన్సిలర్లు దండ హిమబిందు అరుణ్, కుమార్, కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, గోపగొని లక్ష్మణ్, నాయకులు మోగుదాల రమేష్ గౌడ్, బొబ్బిల మురళి, గుండెబోయిన ఐలయ్య, మహేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

చౌటుప్పల మండల పరిధిలోని ఖైతాపురం గ్రామంలో మంగళవారం గ్రామ సభ ఏర్పాటు చేశారు. ఈ సభకు చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనలో భాగంగా నాలుగు సంక్షేమ పథకాలను అర్హులందరూ దరఖాస్తు చేసుకో వాలని కోరారు. ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గం సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ భార్గవ్, మండల పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, పెద్దగోని రమేష్ గౌడ్ తదితర నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లింగారెడ్డిగూడెంలో 1వ వార్డులో గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ సభకు కౌన్సిలర్ కోరగొని లింగస్వామి, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులందరూ ఈ సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డ్ ఆఫీసర్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు,గ్రామ ప్రజలు తదితర నాయకులు పాల్గొన్నారు.

***మర్రిగూడ :*** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 4 సంక్షేమ పథకాలు అర్హులకే అందుతాయని ఎవరు కంగారు పడొద్దని మర్రిగూడ మండల ప్రత్యేక అధికారి బి.వేణుగోపాల్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలో మొదటిరోజు నాలుగు గ్రామాలలో మర్రిగూడ, రాంరెడ్డిపల్లి, శివన్నగూడ, లెంకలపల్లి, యరగండ్లపల్లిలో అధికారులు గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సభల్లో లబ్ధిదారుల జాబితాను అధికారులు ప్రజలకు చదివి వినిపించారు. కొందరి అర్హతలేని పేర్లను రాశారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ప్రత్యేక అధికారి మాట్లాడుతూ గ్రామ సభల్లో పేర్కొన్న లబ్ధిదారుల్లో అనర్హులు ఉంటే తొలగించి అర్హులకే అందే విధంగా చూస్తామని వారు పేర్కొన్నారు. నాలుగు గ్రామపంచాయతీలో 142 ఎకరాలు సాగుకు యోగ్యంకాని భూములు వున్నాయని అధికారులు గుర్తించారు. మొత్తంగా పైన తెలిపిన భూములకు రైతుబంధు పథకం వర్తించదని అధికారులు తేల్చిచెప్పారు. నాలుగు పథకాలకు ధరఖాస్తు చేసుకోని వారు మరల దరఖాస్తు చేసుకోవాలని అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో మునయ్య, డిటీ తారక రామన్, వ్యవసాయ అధికారి హేమలత, ఎంపీఓ రవికుమార్, ఎంఈఓ శ్రీనివాస్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

***మునగాల :*** సంక్షేమ పథకాల కొరకు ప్రజలు గ్రామ సభలో దరఖాస్తులు ఇవ్వచ్చని మునగాల మండల ప్రేత్యేక అధికారి డిప్యూటీ సీఈవో శిరీష తెలిపారు. మండలం లోని నారాయణగూడెం గ్రామంలో మంగళవారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో ఆమె మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో ప్రజలు ఆందోళన చెందవద్దని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. మొత్తం దరఖాస్తులు 227 వచ్చాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.డీ.ఓ. సూర్యనారా యణ, తహశీల్దార్ ఆంజనేయులు డిటీ సత్యనారాయణ, ఏపిఓ. శైలజ, పంచాయతీ కార్యదర్శి రజిత, గ్రామస్తులు పాల్గొన్నారు.

***నూతనకల్ :*** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతాయని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు.మంగళవారం మండల పరిధిలోని పెదనెమిల గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభకు హాజరై మాట్లాడారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని, ప్రజాభివృద్ధియే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.గత ప్రభుత్వ పాలకులు తుంగతుర్తి నియోజకవర్గాన్ని నిర్లక్ష్యం చేశారని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో నియోజకవర్గ అభివృద్ధి కొరకు శక్తి వంచన లేకుండా తాను కృషి చేస్తానని పేర్కొన్నారు.అన్ని వర్గాల అభివృద్ధియే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని అన్నారు.పేద ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకొని ప్రజలు ప్రభుత్వానికి అండగా ఉండాలని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ ప్రాజెక్టుల పేరుతో కోట్లు దోచుకుందని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణుమాధవ్,తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జన్నారెడ్డి వివేక్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి బాలు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి,ఎంపీడీవో సునీత, తహసిల్దార్ శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, నాయకులు యాస ఎల్లారెడ్డి,భూరెడ్డి సంజీవరెడ్డి, పన్నాల మల్లారెడ్డి, ఆయా శాఖల అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

***మోత్కూర్ :*** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించనున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మంగళవారం మండలంలోని పాలడుగు గ్రామంలో రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలు కొరకు జరిగిన గ్రామసభలో కలెక్టర్ హనుమంతరావుతో కలిసి పాల్గొని మాట్లాడారు. ప్రజా పాలనలో నిజమైన పేద ప్రజలకు అన్ని పథకాలు అందుతాయని, జాబితాలో పేరు లేదని ఆందోళన చెందకూడదని, రానివాళ్లు మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు. కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ నిబంధనలకు అనుగుణంగా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి సంక్షేమ పథకాలు అందజేయడానికి ప్రభుత్వం స్పష్టంగా ఉందన్నారు. ఈ ప్రక్రియ నిరంతర ప్రక్రియ అని, తహశీల్దార్ కార్యాలయంలో ప్రజా పాలన సేవ కేంద్రం ను కూడా ఏర్పాటు చేసినట్లు దరఖాస్తులు ఈ కేంద్రంలో కూడా సమర్పించవచ్చని తెలిపారు. ప్రజాపాలన తో పాటు, కులగణన, మీ సేవ ద్వారా సేకరించిన సమాచారాన్ని కూడా పరిగణంలోకి తీసుకొని పేదలకు న్యాయం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు రమణి యాదయ్య,తహశీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీవో బాలాజీ, సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్వర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

***గ్రామ సభలో ఆందోళనలు :*** మోత్కూరు మండలంలోని దాచారం, తదితర గ్రామాలలో సంక్షేమ పథకాల అమలు కొరకు నిర్వహించిన గ్రామసభలో సర్వే పారదర్శకంగా జరగలేదని, అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందలేదని ఘర్షణలకు దిగారు. అర్హులైన పేరు రాకుండా అనర్హుల వారికి హైదరాబాదు, ఇతర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వారికి రేషన్ కార్డులు ఎలా మంజూరు అవుతాయని ప్రశ్నించారు. అధికారులు నచ్చజెప్పి అర్హులైన వారందరికీ తప్పనిసరిగా సంక్షేమ పథకాలు అందుతాయని నచ్చజెప్పడంతో గొడవ సద్దుమణిగింది. రానివారు మళ్లీ దరఖాస్తులను సమర్పించాలని కోరారు. పూర్తిస్థాయిలో సమగ్ర సర్వే నిర్వహించనునట్లు చెప్పారు.

***యాదగిరిగుట్ట :*** ప్రజా పాలనలో భాగంగా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో మంగళవారం నుంచి వార్డు సభలు ఏర్పాటు చేసి ప్రజలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్. యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో ఈరోజు 1,2,3, వార్డులో ఏర్పాటు చేసినటువంటి ప్రజాపాలన వార్డు సభలను ఉద్దేశించి మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధా హెమెందర్ గౌడ్ మాట్లాడుతూ..ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య సారథ్యంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ చెందుతాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో నాలుగు సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టింది. 1) రైతు భరోసా, 2) ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 3) రేషన్ కార్డులు, 4) ఇందిరమ్మ ఇండ్లు నిజమైన లబ్ధిదారుల ఎంపిక మరియు పారదర్శకత ప్రాధాన్యతనిస్తూ తేదీ:- 21-01-2025, నుండి 24-01-2025, వార్డు సభల ద్వారా లబ్ధిదారులను గుర్తించడం జరుగుతుంది కావున అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ లీడర్లందరూ,గ్రామ పెద్దలు, సమన్వయం చేసుకుంటూ వార్డు సభలను విజయవంతం చేయగలరు. ముఖ్యంగా మున్సిపల్ కమిషనర్, అధికారులు అందరు కూడా వార్డు సభలను దగ్గర ఉండి నడిపించాలి.ప్రజల ఎవ్వరు కూడా అపోహలను,ప్రతిపక్ష పార్టీ లు చేసే అసత్యాలను నమ్మవద్దు,లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ నిరంతరంగా సంబంధిత అధికారుల ద్వారా వార్డు సభల ద్వారా అప్లికేషన్ చేసుకోవచ్చు ఎవ్వరు అధైర్య పడొద్దుకాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అనే విషయాన్ని అందరికీ తెలియాలి మన రాష్ట్రంలోని ప్రతి ఒక్కరు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను సంక్షేమ పథకాలను మర్చి పోవద్దు అని తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్ రెడ్డి,వైస్ చైర్మన్ మెడబోయిన కటం రాజ్,, కౌన్సిలర్ బూడిద సురేందర్,మరియు బందరపు బిక్షపతి,,గౌలికార్ కరణ్ లాల్,ఆకుల పద్మ,భరిగే రామచందర్, ఆకుల చెందర్,,మల్లేష్,,రకాల రాజు,,గణేష్,గుండ్ల నరేష్,మధు, నాగరాజు, మంద శంకర్, జానీ ,తదితరులు నాయకులు పాల్గొన్నారు

***గుర్రంపోడ్ :*** మండలంలోని మక్కపల్లి, పోచంపల్లి, పాల్వాయి, మైలాపురం, చేపూర్, కోయగూరోబావి, జూనుంతుల, ఆమలూర్, బొల్లారం గ్రామాలలో మంగళ వారం గ్రామ సభలు నిర్వహించారు. గ్రామ సభలలో మండల ప్రత్యేకాధికారి, జిల్లా పౌర సరఫరాల అధికారి వి.వెంకటేశ్వర్లు హజరై మాట్లాడారు. ఇప్పటి వరకు ప్రభుత్వ పథకాలు అందనివారి ఈ గ్రామ సభల ద్వారా మళ్లీ ధరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తమశీల్దార్ ఎండీ ఫరీదుద్దీన్, ఎంపీడీఓ మంజుల, మండల వ్యవసాయాధికారి కంచర్ల,మాధవరెడ్డి, ఎంపీఓ పద్మ, ఏపీఎం యాదయ్య, ఏఈలు కిరణ్ రెడ్డి, శ్రీనివాస్ రావు, చంద్రప్రకాష్ రెడ్డి, పీఆర్ ఏఈ శ్రీనివాస్ రావు, పంచాయితీ కార్యదరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహస్వామి దేవాలయం

# నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం మదనాపురం గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా దేవరకొండ ఎమ్మెల్యే నేనా వత్ బాలునాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వము దేవాలయాలకు పెద్దపీట వేస్తుందని ఆయన అన్నారు. నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన చైర్మన్ డే రంగుల .మహేష్ నూతన డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలిపారు. దేవాలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి జంగిటి నరసింహ, మండల నాయకులు జంగిటి శ్రీనివాస్, డైరెక్టర్లు బాలగోని వెంకటయ్య, పడాల రాజు, దేరంగుల కుమార్, ఆడపు కల్పన మహేందర్ తదితరులు ఉన్నారు. ఈ ప్రమాణ స్వీకారం సందర్భంగా పలువురు నాయకులు నూతనంగా ఎన్నుకో బడ్డ చైర్మన్, డైరెక్టర్‌లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రమాణ స్వీకారం సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పాల్గొన్న పలువురిని సన్మానించారు. పూజారి మురుకుంట్ల శ్రీనివాస్ శర్మ, మాల్ మార్కెట్ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, అంగిరేకుల నాగభూషణం, అంగిరేకుల గోవర్ధన్, మాజీ జెడ్పిటిసి హరినాయక్, జంగిటి శివ, కేతావత్ కిషన్, వివిధ గ్రామాల నుంచి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# 6 గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### డా. ర్యాకల శ్రీనివాస్



భువనగిరి, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేని హామీలతో అధికారంలోకి వచ్చి సంవత్సరం ప్రకటనలతో కాలయాపన చేస్తుందని అన్నారు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందడానికి రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, తెల్ల రేషన్ కార్డులు అంటూ తెలంగాణ ప్రజలను మోసం చేయడానికి గ్రామ సభల పేరుతో ప్రభుత్వం ముందుకు వస్తుందని అన్నారు, ప్రతి ఇంటికి 2500/రూపాయలు, కళ్యాణ లక్ష్మి తులం బంగారం, విద్యార్థినిలకు స్కూటీలు, 6 గ్యారెంటీలను పూర్తిగా అమలు చేసి, స్థానిక ఎన్నికల్లో దిగాలని అన్నారు, బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు కల్పించి స్థానిక ఎన్నికలు నిర్వహిస్తామన్న కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు బీసీలకు సమాధానం చెప్పాలని అన్నారు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డిగ్రీ కళాశాలకు ఫీజు రియంబర్స్మెంట్ అందించకుండా కాలేజీలు మూసేసిన గాని ప్రభుత్వానికి చలనం లేదని ఆరోపించారు, కాంగ్రెస్ ప్రభుత్వానికి సరైన సమాధానం రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్.

# ఎల్‌ఓసిని అందించిన ఎమ్మెల్యే కుంభం

భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి మున్సిపాలిటీ రాయగరికి చెందిన నజీర్ అనారోగ్య కారణంగా నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి రెండు లక్షల ఎల్‌ఓసిని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యులు జిల్లా కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఫసీయుద్దీన్ మొహమ్మద్ గఫార్, ఎస్ కే పాషా బషీర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభలు, పలు చోట్ల రసాభాస

తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : నిరుపేద కుటుంబాలకు సంక్షేమ పథకాలను అమలు చేసి అభివృద్ధి పథంలో ముందుకు నడిపించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని,ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం తిర్మలపూరం గ్రామంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్,మండల తహసిల్దార్ గూగులోత్ దేశ్య నాయక్ ఆధ్వర్యంలో గ్రామ సభను నిర్వహించారు.వెంకటాపూర్ గ్రామంలో మండల స్పెషల్ ఆఫీసర్ జగదీష్ కుమార్, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి లు గ్రామ సభలో పాల్గొన్నారు. మండలంలోని వేల్పుపల్లి, కోనాపూర్, పెద్దతండ, బద్దూ తండా, గొల్లగూడెం, వీరారెడ్డిపల్లి గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు.ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నాలుగు పథకాలు ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు అర్హులైన ప్రతి లబ్ధిదారుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు, రెవిన్యూ శాఖ అధికారులు, అధికారులు పంచాయతీ కార్యదర్శులు, వివిధ గ్రామాల గ్రామస్తులు నాయకులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**చిలుకూరు :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీలలో నాలుగు గ్యారంటీలను జనవరి 26 నుంచి అమలులోకి రానున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామ సభలో ముందుగా భూమి లేని నిరుపేదలకు ప్రభుత్వం నుంచి వచ్చే సంవత్సరానికి 12000 వేల రూపాయలకు లబ్దిదారుల నివేదికను చదివి వినిపించబోగ గ్రామస్తులు అడ్డుకున్నారు. అది కొందరు స్వార్థ పరులు తమ ప్రయోజనాల కోసం లబ్దిదారులను ఎంపిక చేశారని ఆరోపించారు. పెద్ద గ్రామపంచాయతీ లో కేవలం 114 మంది మాత్రమే ఎంపిక కావడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనితో గ్రామ స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ అ పదకాన్ని చదవకుండా అపి మిగిలిన మూడు పథకాలకు సంబంధించిన అప్లై చేసుకున్న లబ్దిదారుల నుండి సేకరించిన వివరాలను సర్వే నిర్వహించిన జాబితను చదివి వినిపించారు, కొందరు ఆగకుండా అదేపనిగా ప్రతి సారి అడ్డుపడడంతో కొత్త రేషన్ కార్డు లబ్దిదారుల వివరాలు చదవకుండా నే గ్రామ సభ ను ముగించాల్సి రావడంతో ఎంతో ఆశ తో గ్రామ సభకు వచ్చిన ప్రజలు నిరాశతో వెనుదిరిగారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖ లకు సంబంధించిన అధికారులు వివిధ పార్టీలకు చెందిన నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**కోదాడ :** సంక్షేమ పథకాలు అరవులు దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామ సభల్లో భాగంగా మంగళవారం కోదాడ మండలంలోని గుడిబండ గ్రామంలో నిర్వహించిన గ్రామసభ రసాభా సాగా మారింది. అధికార పార్టీ కార్యకర్తలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని, ఉత్పత్తిలో వారి దరఖాస్తులు కూడా తీసుకోవడం లేదని, ప్రభుత్వ ఉద్యోగం చేసి రిటైర్ అయిన వారికి ఇళ్లస్థలాలు పథకాలు అందిస్తున్నారని పలువురు ఆందోళన చేశారు. సాంఘిక కార్యక్రమాలు చెప్పినప్పటికీ ఆందోళనకారులు వినకపోవడంతో పోలీసుల రంగ ప్రవేశం చేశారు.

**బీబీనగర్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో భాగంగా రైతు భరోసా,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్ల పథకం గురించి క్షేత్రస్థాయిలో ఎంపిక జరపడానికి మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన గ్రామసభలు రసాభాసగా మారాయి.మొదటిరోజు మంగళవారం ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని రహీంఖాన్‌గూడెం గ్రామంలో గ్రామ సభలు నిర్వహించగా గ్రామసభలో లబ్దిదారుల పేర్లు లిస్టులో రాకపోవడంతో అధికారులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.అదేవిధంగా రాయరావుపేట గ్రామంలో ప్రజలు అధికారులపై విరుచపడ్డారు.ఈ పథకాలు గ్రామంలో అసలైన అర్హులకు రాలేదని అధికారులు సమగ్ర సర్వే సరైన రీతిలో చేయలేదని ప్రజలు మండిపడ్డారు.నిరుపేదలను వదిలేని ధనికులకు ఎక్కువ పథకాలు వర్తించే విధంగా సర్వే నిర్వహించారని ఆందోళన వ్యక్తం చేశారు.పోలీసుల జోక్యంతో ప్రజలు సద్దుమణిగారు.గ్రామంలో చాలా మంది సరైన ఇల్లు లేక అనేక అవస్థలు పడుతున్నారని,కొద్ది మందికి పథకాలు ఇచ్చిన మిగతా వారిని ఎంపిక చేయ్యకపోవడం సరైన పద్ధతి కాదని మాజీ సర్పంచ్‌లు మంచాల రవికుమార్,బొర్ర సంతోషరమేష్ అన్నారు.నిరుపేదలందరీకి పథకాలు వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎవరికైతే ఇప్పుడు రాలేదో వారు నిరాశ పడకుండా గ్రామంలో పంచాయతీ కార్యదర్శికి మరోసారి అప్లై చేసుకోవాలని సూచించారు.

**భువనగిరి :** మంగళవారం ఉదయం 9 గంటలకు భువనగిరి మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు గ్రామ సభలో రేషన్ కార్డుల గురించి, ఇందిరమ్మ ఇండ్ల గురించి, రైతు భరోసా గురించి వివరించినారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కన్వీనర్ పులిగిల్ల బాలయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మెరుగు స్వామి, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మహిళా సంఘాలు లబ్ధిదారులు గ్రామ సభలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా టిపిసిసి కన్వీనర్ పులిగిల్ల బాలయ్య మాట్లాడుతూ మొట్టమొదటి గ్రామ సభలో యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పాల్గొనడం అభినందిం చవలసిన విషయమని,వారికి గ్రామం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో మన గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మేనిఫెస్టోలోని హామీలను తీర్చ మని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు.

**రాజపేట :** ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం కాల్వపల్లి గ్రామంలో ప్రజాపాలన గ్రామసభలో జిల్లా కలెక్టర్ హనుమంతరావుతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు పథకాలు రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు ఈ పథకాల క్రింద అర్హులైన లబ్ధిదారుల గుర్తించబడిన వారి వివరాలు గోప్యంగా ఉంచకుండా గ్రామ సభలో అందరి సమక్షంలో చదివి వినిపించారు. ఈనెల 26 నుంచి ఈ నాలుగు సంక్షేమ పథకాలు ఇస్తామని, ఇంకెవరైనా లబ్ధిదారులు ఉన్నచో ప్రత్యేక డెస్కు లు ఏర్పాటు చేసి మళ్లీ ప్రజాపాలన దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు.గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు లేక అనేక ఇబ్బందులుపడ్డారని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం దేశంలో ఎక్కడా లేదని జాబ్ కార్డు ఉండి భూమిలేని నిరుపేదలకు సంవత్సరానికి 20 రోజులు పని దినాలు చేసిన వారికి ఈ పథకం వర్తిస్తుందన్నారు.మొదట విడుదల 6000 రెండో విడతగా 6000 అందిస్తామన్నారు. వ్యవసాయానికి సేద్యంగాన్ని యోగ్యం కానీ భూములకు మినహాయించి, ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇస్తామన్నారు. అర్హులైన నిరుపేదలందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు ఇస్తామన్నారు. అర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను గ్రామసభ ఆమోదం తెలిపింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి, డిఆర్డిఓ నాగిరెడ్డి,ఆర్డీవో కృష్ణారెడ్డి, మండల ప్రత్యేక అధికారి శ్యాంసుందర్, తాసిల్దార్ దామోదర్, ఎంపీడీవో నాగవేణి,ఎంపీఓ ఆవుల కిషన్, ఏడిఏ శాంతినిర్మల, ఏవో పద్మజ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇంజ నరేష్, కళ్లెం పాండు, కాకల్ల సుధాకర్, లక్ష్మి, మండల పార్టీఅధ్యక్షుడు మహేందర్ గౌడ్, బూడిగే పెంటయ్య గౌడ్, మార్కెట్ డైరెక్టర్ బాలరాజ్, గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీకాంత్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ పోరాటాల ఫలితంగానే జి.ఓ విడుదల

### –ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి గోరేటి రాములు, ఎండీ ఇమ్రాన్




భువనగిరి, మేజర్‌న్యూస్ : మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం కూలి రేట్ల జీ.ఓను విడుదల చేసిన సందర్భంగా భువనగిరి ఎం. ఎల్. ఎస్ పాయింట్ వద్ద కార్మికులు ఏఐటీయూసీ నాయకులకు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఈ నెల జనవరి 1 నుండి 7వ తేదీ వరకు 7రోజులగా చేసిన నిరవధిక సమ్మె విజయవంతం అయిందని. హమాలీ రేట్లు రూ.26 నుండి రూ.29కు అదే విధంగా స్వీపర్లకు రూ.1000, హమాలీలకు యూనిఫాం కుట్టుకూలి, బోనస్‌ను రూ.7500 దసరా పండుగ సందర్భంగా ఇచ్చే స్వీటు బాక్సు రూ.900లకు పెంచి జి. ఓ విడుదల చేసారని. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి, పౌరసరఫరాల శాఖామాత్యులు ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి సివిల్ సప్లయి కమీషనర్ చౌహన్‌కి, సమ్మెకు సహాకరించిన సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డికి, ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్‌కి అధికారులకు, యాదాద్రి భువనగిరి జిల్లా లోని సిపిఐ, ఏఐటీయూసీ నాయకులకు మరియు ప్రింట్ /ఎలక్ట్రానిక్ మీడియాకు పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, జిల్లా కమిటీ సభ్యులు సామల భాస్కర్, సివిల్ సప్లయి హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు పల్లె శ్రీనివాస్, భువనగిరి పాయింట్ అధ్యక్షులు గౌరవంతుల శ్రీనివాస్, నాయకులు ముడుగుల స్వామి, ముదిగొండ బస్వయ్య, పిన్నం జగన్, మామిండ్ల సత్యనారాయణ, చంద్రయ్య, పాండరి, కరుణాకర్, వంశీ, కిష్టయ్య, పరశు రాములు, రాజు, స్వామి, నర్సింహా, నరేష్, స్వీపర్లు శాంతమ్మ, అంజమ్మ, శారద, శోభ తదితరులు పాల్గొన్నారు.

# బంజారా భవన్‌ను పూర్తి చేసి త్వరగా ఇవ్వాలి



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా పట్టణంలో ఉన్న బంజారా భవన్‌ను స్థానిక ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ఆదేశాల మేరకు అధికారులు కాంట్రాక్టర్లతో బంజారా నాయకులు భవన నిర్మాణాన్ని పరిశీలించినారు. మా నాయకులు ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నియోజకవర్గ అధ్యక్షులు భాస్కర్ నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆంగోత్ భగవాన్ నాయక్ మాట్లాడుతూ బంజారా భవన్ పనులను వచ్చే నెల పదో తారీకు కల్లా కంప్లీట్ చేసి ఇవ్వవలసిందిగా అధికారులను కాంట్రాక్టర్‌ను ఆదేశించడం జరిగింది. మా కులదేవుడైన సేవాలాల్ మహారాజ్ జయంతి కార్యక్రమాలు వచ్చేనెల 15 నుంచి ఉంటుంది. కాబట్టి కంప్లీట్ చేసి ఇవ్వవలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాండు నాయక్, సోషల్ వెల్ఫేర్ డిఈ సత్యనాదం, కాంట్రాక్టర్ ఎస్.ఎస్.గోరసి పాల్గొనడం జరిగింది.

# అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ఉద్దేశ్యం

## – జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా జనవరి 26వ నుండి అమలు చేయబోయే నాలుగు పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందించడమే ప్రభుత్వ ఉద్ధేశ్యమని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వేపలసింగారం గ్రామంలో ప్రజాపాలన గ్రామసభలో ఆర్డీవో శ్రీనివాసులతో కలసి కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ నందలాల్‌పవార్ మాట్లాడుతూ పారదర్శకంగా నాలుగు పథకాలకు లబ్ధిదారుల ఎంపిక జరిగిందన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలుచేయబోయే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి నాలుగు పథకాల గురించి ప్రజలకు తెలియచేశారు. వారి అభిప్రాయాలను సేకరించడానికి గ్రామసభలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.వ్యవసాయ అభివృద్ధి రైతు సంక్షేమం కొరకు రైతుభరోసా పథకం ద్వారా సేద్యం చేయు ప్రతి ఎకరానికి పెట్టుబడి సహాయానికి ప్రభుత్వం రూ.12వేలు అందచేస్తుం దని తెలిపారు. గ్రామంలో సాగు చేయని భూములను15:12 ఎకరాలు సిబ్బంది సర్వేచేసి గుర్తించడం జరిగిందని అట్టి భూములకు రైతుభరోసా పథకం వర్తించదని తెలిపారు. ప్రజాపాలనలో భాగంగా భూమిలేని వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రెండు విడత లుగా రూ.12వేలు సహాయం చేయడానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయబడు తుందని తెలిపారు. ఈ పథకం కొరకు జాతీయ ఉపాధి హామీ పథకంలో నమోదు అయి ఉండి 2023 -2024 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజుల పనిచేసి భూమిలేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. గ్రామంలో 93 మందిని గుర్తించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రేషన్‌కార్డు లేనివారు మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న, ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న అదనపు కుటుంబ సభ్యులను చేర్చడానికి వచ్చిన 648 ద రఖాస్తులను సిబ్బంది సర్వే చేసి అర్హులైన లబ్ధిదారులను సర్వే చేయడం జరిగిందని, ఈ గ్రామసభ ద్వారా లబ్ధిదారుల జాబితాను వివరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఇండ్లు లేని వారు ప్రజాపాలన గ్రామసభలో దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి గుడిసెలు,రేకులు, పెంకుటి ల్లులు, పక్కా ఇల్లులు,కిరాయి ఇండ్లల్లో ఉంటున్నవారిని గుర్తించి వారిలో సొంత స్థలం ఉండి ఇండ్లు లేని నిరుపేదలను 356 మందితో ఒక జాబితా,స్థలంలేని నిరుపేదలను 226 మందితో మరో జాబితా ఎంపిక చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ప్రజాపాలన గ్రామసభల్లో రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్‌కార్డుల కొరకు ప్రకటించిన లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేకపోయిన ఏమైనా అధికారుల తప్పదాల వలన జాబితాలో అర్హులను అనర్హులుగా గుర్తించిన గ్రామసభలో కొత్తగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. అలాగే ఎంపిడి వో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన నిరుపేదలను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించేలా చూస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రజాపాలన గ్రామసభలో రైతు భరోసా పథకం కొరకు 2 దరఖాస్తులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 163 దరఖాస్తులు, కొత్త రేషన్‌కార్డులు 59,ఇందిరమ్మ ఇండ్ల కొరకు 147 దరఖాస్తులు వచ్చాయని ఇట్టి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన తరువాత అర్హులని గుర్తిస్తామని కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో తహసీల్దార్ నాగార్జునరెడ్డి, మండలవ్యవసాయాధికారిణి స్వర్ణ, జిపి ప్రత్యేక అధికారి మౌనిక,ఏపీవో శైలజ, సివిల్ సప్లై డిటి నాగేందర్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్,సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదాయం ఫుల్ అభివృద్ధి శూన్యం

## – వసతుల కల్పనలో విఫలం

## – ఈ నెల 23 నుండి జాన్‌పహాడ్ దర్గా ఉర్సు ఉత్సవాలు ప్రారంభం








శిథిలావస్థలో ఉన్న వసతి గృహాలు, స్నానపు గదులు

పాలకవీడు,మేజర్‌న్యూస్ః సుమారు 40 ఏళ్ల క్రిత ం జాన్‌పహడ్ దర్గాను వక్ఫ్‌బోర్డు తన ఆధీనంలోకి కతీసుకున్న తరువాత కాంట్రాక్టు పద్దతి ప్రవేశపెట్టి గుత్తేదారులకు కాంట్రాక్టు ఇవ్వడంతో ప్రతి ఏడాది వక్ఫ్‌బోర్డుకు కోట్లాది రూపాయల ఆదాయం సమకూరుతుంది.దర్గా వద్ద ప్రతి ఏడాది నిర్వహించే ఉర్సు ఉత్సవాలకు సుమారు లక్ష నుండి రెండు లక్షల మంది భక్తులు హజరవుతారు.ఇది కాక ప్రతి శుక్రవారం మొక్కులు తీర్చునేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తుంటారు.తెలంగాణ ఏర్పడిన పదేళ్ల కాలంలో సుమారు 12 కోట్ల రూపాయల ఆదాయం సమకూరినట్లు సమాచారం.కోట్ల రూపాయల ఆదాయం సమకూర్చుకుంటున్న వక్ఫ్‌బోర్డు చేసిన అభివృద్ధి శూన్యమనే చెప్పాలి.

### శిథిలావస్థలో వసతి గృహాలు

దర్గాలకు వచ్చే భక్తుల కోసం సుమారు 50 ఏళ్ల క్రితం నిర్మించిన వసతిగృహాలు నేడు శిథిలావస్థకు చేరి ఏ క్షణాన కూలిపోతాయోనని భక్తులు భయపడుతున్నారు. దూరప్రాంతాల నుండి వచ్చిన భక్తులు సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారు.

### ఆక్రమణలతో భక్తులకు ఇబ్బందులు

దర్గా పరసరాలన్ని ఆక్రమణలతో నిండిపోయాయి. దర్గాకు ముందు భాగం రెండు వైపులా స్థలాన్ని ఆక్రమించి దుకాణాలు ఏర్పాటు చేయడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు.దుకాణాల ఏర్పాటుతో మాములు రోజులతో పాటు ఉత్సవాలు నిర్వహించే రోజుల్లో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

### మొండి గోడలతో స్నానపు గదులు మరుగుదొడ్లు

ఉర్సు ఉత్సవాలతో పాటు ప్రతి శుక్రవారం దర్గాకు వచ్చే భక్తులకు కనీస సౌకర్యలు లేక ఇబ్బందులు పడుతున్నారు. తలుపులూడిన, పై కప్పు లేచిపోయిన మొండి గోడలతో శిథిలమైన స్నానపు గదులు, మరుగుదొడ్లతో ముఖ్యంగా మహిళలు, యువత ఇబ్బందులు పడుతున్నారు.

### ఈ నెల 23 నుండి ఉర్సు ఉత్సవాలు ప్రారంభం

ఈ నెల 23,24,25 తేదీల్లో దర్గా ఉర్సు ఉత్సవాలకు జరగ నున్నాయి. వేడుకలకు రెండు రోజులే గడుపు ఉన్నప్పటికి సౌకర్యాల కల్పనలో, సమస్యల పరిష్కారంలో వక్ఫ్‌బోర్డు అధికారులు అదే నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని తక్షణమే వసతుల కల్పనపై దృష్టి సారించాలని భక్తులు కోరుతున్నారు.

### ఉర్సు ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్షించిన కలెక్టర్

ఈ నెల 23 నుండి ప్రారంభం కానున్న ఉర్సు ఉత్సవాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ ఈ నెల 3వ తేదీన అధికారులతో సమీక్షించారు. దర్గా వద్ద భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలను,ఇబ్బందులను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు దర్గా పరిసరాలన్ని కలియ తిరిగారు.భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఒక ప్రణాళిక ప్రకారం ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

### ఇచ్చిన మాటల నిలబెట్టుకున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

కులమతాలకు అతీతంగా లక్షలాదిగా తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం జాన్‌పహడ్ దర్గా మౌలిక సమస్యల పరిష్కారానికి కోటి రూపాయలు నిధులు మంజూరు చేస్తానని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి గత ఏడాది జరిగిన ఉర్సు ఉత్సవాల సందర్భంగా హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఇటీవల జాన్‌పహడ్ దర్గా ప్రత్యేక అభివృద్ధి నిధుల కింద రూ.80లక్షలు మంజూరు చేయడంతో పాటు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఉర్సు ఉత్సవాల ఏర్పాటుకు ప్రతి సంవత్సరం వక్ఫ్‌బోర్డు రూ.12లక్షలు ఇచ్చేది.ఈ సంవత్సరం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చొరవ తీసుకుని రూ.30లక్షలకు వెచ్చించాడు.ఇచ్చిన హామీ ప్రకారం దర్గా వద్ద అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తుండటంతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి భక్తులు,నాయకులు,ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### కనీస సౌకర్యాలు కల్పించడంలో వక్ఫ్‌బోర్డు విఫలం

దర్గా వద్ద భక్తులకు కనీస వసతులు కల్పించడంలో వక్ఫ్‌బోర్డు విఫలమైందని చెప్పవచ్చు. భక్తులు తాగేందుకు కనీసం మంచినీరు కూడా లభించని దుస్థితి. నీటి ట్యాంకు మొత్తం పాకురుతో నిండిపోవడం,మురుగు నీరు నిల్వ ఉండటం అదే నీటిని వంటలకు ఉపయోగించడంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దర్గా పరిసరాలు అపరిశుభ్రంగా మారి దుర్గంధం వెదజల్లడం, డ్రైనే జీ వ్యవస్థ సరిగా లేక భక్తులు దర్శనానికి వెళ్లేదారిలో నీరు ప్రవహించడం, ఆరుబయటే వంటలతో భహక్తుల అవస్థలు తప్పడం లేదు.వసతి గృహాలు,స్నాణాల గదులు, మరుగుదొడ్లు వంటి కనీస సౌకర్యాలు కల్పించడంలో వక్ఫ్‌బోర్డు పూర్తిగా విపలమైందని విమర్శలు ఎదుర్కొంటుంది.



### వక్ఫ్‌బోర్డు సీఈవో దృష్టికి తీసుకవెళ్తా

**– షేక్ మహమూద్**
**(ఉమ్మడి నల్లగొండ జిల్లా వక్ఫ్‌బోర్డు ఇన్స్‌పెక్టర్)**

ఉర్సు ఉత్సవాల్లో భాగంగా దర్గా వద్ద సౌకర్యాల కల్పనకు, అభివృద్ధి పనులకు, భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలను వ క్ఫ్‌బోర్డు సీఈవో దృష్టి తీసుకవెళ్లి వారి అనుమతులు రాగానే వసతుల ఏర్పాటుకు కృషి చేస్తాను.